క్లుప్తంగా

16న గురుకుల ప్రవేశ పరీక్ష

పరవాడ: తానాం బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 16న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసిన విద్యార్థులు తమ హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. తానాం గురుకుల పాఠశాలలో 372 మంది ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగుతుందని ప్రిన్సిపాల్ అప్పలనాయుడు చెప్పారు.

నాడు - నేడు పనులపై కలెక్టర్ సంతృప్తి

పరవాడ: స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో జరుగుతున్న నాడు–నేడు పనులు బావున్నాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్నాన్‌శెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. పరవాడ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన నాడు–నేడు పనులు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రశంసించారు. వసతి గృహ విద్యార్థులకు మెనూ సక్రమ రీతిలో అమలు చేయాలని ..వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని వార్డెన్‌ను ఆదేశించారు. వసతి గృహ విద్యార్థుల రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

వ్యక్తి అదృశ్యం


కిరణ్

సింహాచలం: వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు పెందుర్తి లా అండ్ ఆర్డర్ హెచ్‌సీ చంద్రరావు శుక్రవారం తెలిపారు. వేపగుంట ముత్యమాంబ కాలనీకి చెందిన జగరాన కిరణ్ ఈనెల 7వతేదీ నుంచి కనిపించక పోవడంతో కిరణ్ అన్నయ్య సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. ఆచూకీ తెలిసినవాళ్లు 9440796039, 9705812104 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పాము కాటుతో మహిళ మృతి


పాము కాటుకు గురైన మృతి చెందిన రూపాదేవి

సబ్బవరం: మండలంలోని బంగారమ్మపాలేనికి చెందిన మహిళ పాము కాటుకు గురై గురువారం సాయంత్రం మృతి చెందింది. వివరాలు.. గ్రామానికి చెందిన దాడి రూపాదేవి(35) తన పొలంలో పశువులకు గడ్డి కోస్తుండగా పాము కాటు వేసినట్టు స్థానికులు తెలిపారు. వెంటనే సబ్బవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి ప్రాంతీయ ఆస్పత్రిలో శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

వైభవుడికి సుప్రభాత సేవ నేడు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ నిర్వహిస్తామని ఆలయ ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేస్తా మన్నారు. సాయంత్రం విశేష హారతులు వైభవుడికి సమర్పిస్తామని, భక్తులు పాల్గొనాలని కోరారు.

సందేశాత్మకంగా నాటక ప్రదర్శనలు


సహ ప్రయాణం నాటకంలో ఓ సన్నివేశం

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ(వీఎండీఏ) ఆధ్వర్యంలో పైడా కౌశిక్ రాష్ట్ర స్థాయి నాటక పోటీలు చక్కని సందేశాత్మక ప్రదర్శనలతో ప్రశంసలు పొందుతున్నాయి. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం నాటక పోటీలను వీఎండీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్ఎన్ రాజు, డాక్టర్ గుమ్ములూరి రాంబాబు, ట్రస్టీ పైడా కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలి ప్రదర్శనగా గుంటూరుకు చెందిన శ్రీసద్గురు కళా నిలయం ఆధ్వర్యంలో సహ ప్రయాణం నాటకం ప్రదర్శించారు. ఈ నాటకాన్ని ఆకెళ్ల వెంకటసూర్యనారాయణ రచించగా, బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించారు.

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

- ఎమ్మెల్యే అదీప్‌రాజ్
- వాడవాడలా అంబేడ్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పెందుర్తి నియోజకవర్గంలో పండగలా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి దిక్సూచి ఆయన అందించిన రాజ్యాంగమని నాయకులు కొనియాడారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు.


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్


పెందుర్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్


అధ్యాపకులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ ఆచార్య సూర్యప్రకాష్

పరవాడ: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా అభివృద్ధి సాధించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. వాడచీపురుపల్లి ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పూల మాలలు వేసి ఘననివాళులర్పించార

పేదలకు చీరల పంపిణీ

వాడచీపురుపల్లి ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, నాయకులు పాల్గొన్నారు.

సింహాచలం: దేశ చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచే నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి అదీప్‌రాజ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ దేవి, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అజయ్‌రాజ్, పాక్స్ చైర్మన్ గొర్లె రామునాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బైలపూడి భగవాన్ జయరామ్, పార్టీ 94,97వ వార్డుల అధ్యక్షులు ఆదిరెడ్డి మురళి, మెంటి మహేష్, నాయకులు దాసరి సత్తిబాబు, జాబ్‌దాస్, సరగడం నర్సింహమూర్తి పాల్గొన్నారు.

- 97వ వార్డు చినముషిడివాడలోని వార్డు జీవీఎంసీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ శానాపతి వసంత నివాళులర్పించారు.
- పెందుర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ గొర్లెరామునాయుడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నాయుడు, కాళ్ల జగన్, మోహన్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 94వవార్డు వేపగుంటలోని ఎస్సీ,బీసీ కాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి 94వవార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆదిరెడ్డి మురళి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె.కృపానాథ్, రేజేటి త్రినాథ్, జగీష్ పాల్గొన్నారు.
- 95వ వార్డు కృష్ణరాయపురంలో అంబేడ్కర్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సూరిబాబు, కిరణ్‌కుమార్, దేముడుబాబు పాల్గొన్నారు.
- 98వ వార్డు విజినిగిరిపాలెంలోఅంబేడ్కర్ విగ్రహానికి అడవివరం కోఆపరేటివ్ సొసైటీ మాజీ సభ్యుడు సతివాడ శంకరరావు పూలమాల వేసి నివాళులర్పించారు.
- అడవివరం గ్రంథాలయంలో గ్రంథాలయ రీడర్స్ ఫోరం అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నరసింహం, పాఠకులు పాల్గొన్నారు.

సబ్బవరం మండలంలో..

సబ్బవరం: సబ్బవరంలోని సాయినగర్ కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే మండలంలోని నల్లరేగులపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆవిష్కరించి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నంరెడ్డి అజయ్‌రాజ్, పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు, పార్టీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కొటాన రాము తదితరులు పాల్గొన్నారు.

- దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య డాక్టర్ ఎస్ సూర్యప్రకాష్, వర్సిటీ సిబ్బందితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- పరవాడలోని సింహాద్రి ఎన్టీపీసీలోని శకుంతలం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో జీఎండీ పాత్రో పాల్గొని అంబేడ్కర్ విశిష్టతను వివరించారు.
- గుల్లేపల్లిలో ఎంపీపీ బోకం సూర్యకుమారి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- అమృతపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, సర్పంచ్ బి. గౌరి, ఎంపీటీసీ సింగంపల్లి శ్రీనివాసరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఎస్. అప్పలరాజు, గురుకుల పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

వీఎంఆర్‌డీఏలో..

దొండపర్తి: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంత్యుత్సవాన్ని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి సి.హెచ్.రంగయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేనేజర్ పి.హేమంత్‌కుమార్, పరిపాలన అధికారులు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వీఎంఆర్‌డీఏ కార్యదర్శి రంగయ్య


అడవివరం గ్రంథాలయంలో..


వెన్నలపాలెంలో వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ అప్పారావు


పేదలకు చీరలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అచ్చిబాబు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ కన్వీనర్ రామునాయుడు


నల్లరేగులపాలెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్


అమృతపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ గౌరి


కృష్ణరాయపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ముమ్మన


గ్రామ సభ్యులకు పుస్తకాలు, బియ్యం అందజేస్తున్న సర్పంచ్ సుజాతముత్యాలు


సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

సబ్బవరం: అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం అగ్నిమాపక అధికారి దిలీప్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 20 తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అమరవీరులకు నివాళులర్పించారు. గృహాలు,కర్మాగారాలు,వ్యాపార సముదాయాలు, గిడ్డంగులు,తాత్కాలిక నిర్మాణాల్లో అగ్నిమాపక నివారణ పద్ధతులను పాటించడం ద్వారా అగ్నిప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్స్ కె. అప్పలనాయుడు,కె. రాజారావు,కె. ఎల్లాజీ, ఫైర్ మెన్స్ పి. గౌరీశంకర్,టి. వెంకటరావు,కె. మహేశ్వరరావు, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి నివాళులర్పిస్తున్న అగ్నిమాపక అధికారి దిలీప్ కుమార్

భద్రతకు పెద్దపీట



హోర్డింగ్‌ను ఆవిష్కరిస్తున్న సింహాద్రి జీఎం పాత్రా, సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండర్ ప్రభాకర్

పరవాడ: ఎన్టీపీసీలో భద్రతకు పెద్దపీట వేస్తున్నట్టు సంస్థ జీఎం డీపీ పాత్రా చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమరులైన వారికి ఘాట్ వద్ద శోక శస్త్ర నిర్వహించారు. అనంతరం అమరవీరుల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. అగ్నిమాపక శాఖ కరపత్రాలు, పుస్తకాలను అవిష్కరించారు. సంస్థ అధికారులు,సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండర్ వీకే ప్రభాకర్,అగ్నిమాపక అధికారి రగువీర్ దయాల్, సిబ్బంది పాల్గొన్నారు.


ఫార్మా సిటీలో క్షతగాత్రుడికి సపర్యలు

➡ జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫార్మాసిటీలోని మస్రమ్(ఎంఎఎస్ఆర్ఎం) కేంద్రం వద్ద వివిధ అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమాలను అనకాపల్లి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. లక్ష్మణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబయ్ పోర్టులో జరిగి భారీ అగ్నిప్రమాదంలో అగ్నిప్రమాద సిబ్బంది అమరులయ్యారన్నారు. లారస్ అగ్నిమాపక సిబ్బంది పలు విన్యాసాలను ప్రదర్శించారు. విన్యాసాల్లో పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది, వివిధ ఫార్మా కంపెనీల ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సభ్యులకు లక్ష్మణస్వామి చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

రంజింపజేసిన మధుర గీతాలు


సినీ గీతాలు పాడుతున్న గాయనీ గాయకులు

సీతంపేట: పాటే మీ మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను రంజింపజేసింది. సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపకుడు నాగులపల్లి వెంకటేశ్వరరావు అమ్మను స్తుతిస్తూ పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. పళ్ల వెంకటేష్ నిర్వహణ, వ్యాఖ్యానంలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు హిట్ చిత్రాల్లోని పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. సింగర్లు మాధురి, జాస్మిన్, రత్నకుమారి, గౌరీ, బి.సత్యనారాయణ, రాజారావు, వెంకటేష్, వేణుగోపాల్, సారథి, ఆదిలక్ష్మి, రాంబాబు, సుజాత, రామ్‌కుమార్, జిలాని, కుమారి హుషారైన గీతాలు పాడి అలరించారు.

ఈకో రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళా ప్రారంభం

విశాఖ స్పోర్ట్స్: తూర్పు కోస్తా రైల్వే అంతర విభాగాల స్పోర్ట్స్ మేళాను శుక్రవారం రైల్వే స్టేడియంలో డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రారంభించారు. ఈకోర్వా వాల్తేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 13 విభాగాలకు చెందిన 19 జట్లు పలు క్రీడాంశాల్లో తలపడనున్నాయి. తొలుత ధ్యాన్‌చంద్ అవార్డీ స్టేడియంలో జ్యోతిని ప్రదర్శించగా.. డీఆర్ఎం క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ అన్ని జట్లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈకోర్వాడబ్ల్యూడబ్ల్యూఓ అధ్యక్షురాలు పారిజాత, ఉపాధ్యక్షులు కవిత, మధుమిత, ఏడీఆర్ఎంలు సుధీర్‌కుమార్, మనోజ్‌కుమార్, క్రీడాధికారి ప్రవీణ్ భాటి, సహాయ క్రీడాధికారి అవినాష్, తదితరులు పాల్గొన్నారు. మెకానికల్ జట్టు 40 పరుగుల తేడాతో సిగ్నల్ టెలికాం జట్టుపై విజయం సాధించింది.

నేడు ఉక్కు సంకల్ప పాదయాత్ర

పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న ఉక్కు సంకల్ప మహా పాదయాత్రకు తరలిరావాలని ఐఎన్‌టీయూసీ నాయకుడు కురందాస్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. జీవీఎంసీ 75వ వార్డు సీతా నగరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 6 గంటలకు నడుపూరు గాంధీపార్కు నుంచి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నా మని చెప్పారు. సింహాచలం దేవస్థానం వరకు యాత్ర ఉంటుందన్నారు. ఉక్కు నిర్వాసితులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ముసిరి శ్రీనివాస్, నమ్మి అప్పారావు, నమ్మి అప్పలనాయుడు, సింహా చలం, వియ్యపు చంద్రరావు, కణితి అప్పలరాజు, నక్క అప్పారావు, సమ్మిడి పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

చార్లీ చాప్లిన్ జయంతి రేపు

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రఖ్యాత హాస్యనటుడు చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు చార్లీ చాప్లిన్ చిత్రపటానికి నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం 1940లో చాప్లిన్ నటించి, దర్శకత్వం వహించిన 'ది గ్రేట్ డిక్టేటర్' అనే సినిమాను ప్రదర్శిస్తామని చెప్పారు.

సీపీఐ, సీపీఎం ప్రచారభేరి ప్రారంభం

గాజువాక : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్రను ఆ పార్టీల నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గాజువాక వందడుగుల రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర మీ సేవ రోడ్డు, చినగంట్యాడ మీదుగా కణితి రోడ్ వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలపై భారాలు మోపడంతో పాటు ప్రభుత్వరంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని దింపేందుకు ప్రజలు సిద్ధం కావాలని పార్టీల నాయకులు ఎం.రాంబాబు, కసిరెడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, శ్రీనివాసరాజు, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, తాండ్ర కనకరాజు, అప్పారి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి


మృతి చెందిన ద్విచక్ర వాహన చోదకుడు

అల్లిపురం: ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 6.45 గంటల సమయంలో వెలంపేట బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్ ద్విచక్రవాహనంపై వెళుతున్న యువకుడిని ఢీకొనడంతో అతను బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బుక్కావీధికి చెందిన సూరాడ నరేష్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'


మహిళలకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న కొలుసు ఈశ్వరరావు తదితరులు

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు అడవివరంలో జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించారు. 529, 528 సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో 98వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, నాయకులు పీతల అప్పలరాజు, లంక సత్తిబాబు, సిరిపురపు కృష్ణ, టి.రాము, దొంతల సంతోష్, ఎస్.అప్పారావు, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యురాలు సిరిపురపు ఆశా కుమారి పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చే వరకు ఉద్యమం


దీక్షా శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం ఆగదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 792వ రోజు స్టీల్‌ప్లాంట్‌కు చెందిన పలువురు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకుడు అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్లాంట్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో ఏళ్లుగా ఇక్కడ కార్మిక వర్గం ఎంతగానో శ్రమించారన్నారు. లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్నం పెడుతున్న స్టీల్‌ప్లాంట్ లాంటి పరిశ్రమను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు వినూత్న రీతిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, సంస్థలోని కార్మికులు పాల్గొన్నారు.